# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 12 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 12, 2023
BHADRADRI KOTHAGUDEM









హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కోడూరి సుధాకర్, సున్నం నాగమణి, చిత్రంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

# కాంగ్రెస్ క్యాడర్ ఖాళీ



11

- ఉమ్మడి జిల్లాలో 'హస్తం'.. అస్తవ్యస్తం
- బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసల పర్వం
- తాజాగా 'గులాబీ' బాటలో సంభాని, కోడూరి, నాగమణి
- ఎన్నికల ప్రచారంలోనూ వెనుకబడిన కాంగ్రెస్
- సరైన మార్గదర్శకత్వం లేక తలలు పట్టుకుంటున్న క్యాడర్

ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్, తదితర పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి నియోజకవర్గ స్థాయి నాయకులు, టికెట్ ఆశించి భంగపడిన నేతల చేరికల పరంపర కొనసాగుతోంది. హైదరాబాద్‌లో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సమక్షంలో చేరికల ప్రక్రియ ప్రవాహంలా సాగుతోంది. ఉమ్మడి జిల్లాలో మూడు విడతలుగా సీఎం కేసీఆర్ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలు విజయవంతం కావడం.. ఇప్పటికే ప్రచారంలో టాప్ గేర్‌తో వెళ్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులకు.. నేతల చేరిక ప్రచారంలో కలిసొచ్చే అంశమైంది. పది నియోజకవర్గాల్లో అభ్యర్థుల ప్రకటనతోనే సతమతమైన కాంగ్రెస్.. బీఆర్ఎస్ ప్రచార హోరును చూసి బేజారవుతోంది. ఇన్నేళ్లు నమ్ముకున్నా పార్టీ టికెట్ ఇవ్వకుండా 'చేతు'లెత్తేయడంతో గులాబీ పార్టీలోనే తమకు రాజకీయ మనుగడ ఉంటుందని భావించి కారెక్కుతున్నారు. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేరగా.. తాజాగా సత్తుపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కోడూరి సుధాకర్, ముల్కలపల్లి జడ్పీటీసీ సున్నం నాగమణి, భద్రాద్రి జిల్లా సీపీఐ నేత రాంప్రసాద్ హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. - ఖమ్మం, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# అత్యధిక మెజార్టీ అందించండి

- ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా
- కొత్తగూడెం ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు

12వ పేజీలో



కొత్తగూడెం అర్బన్ : ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

# కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికీ ధీమా..

ముఖ్యమంత్రి హామీ ఇచ్చారంటే పక్కాగా అమలు చేస్తారు..

- గ్యారెంటీ లేని కాంగ్రెస్ ఇచ్చే హామీలన్నీ గంగలో కలిసినట్టే..
- 16న ఖమ్మానికి రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ రాక
- ఖమ్మం నగర రోడ్‌షోలో బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్

12వ పేజీలో



రోడ్‌షోలో పాల్గొన్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, పక్కన మేయర్ నీరజ

## దివ్య దీప్తుల దివాళి

నేడే కోటి కాంతుల దీపావళి
వేడుకలకు సిద్ధమైన ఉమ్మడి జిల్లా ప్రజలు

2


